సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

నవాబుపేట, మార్చి28: సీఎంఆర్ఎఫ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో మండలానికి చెందిన బాధిత కుంటుంబ సభ్యులకు రూ.11,64,000 విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. పేద ప్రజలకు సీఎంఆర్ఎఫ్ ఫండ్ ఎంతో ఉపయోగకరమవుతుందని ఎమ్మెల్యే యాదయ్య అన్నారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వికారాబాద్, మార్చి 28 : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని చిగుళ్లపల్లి గ్రౌండ్స్ లో శుక్రవారం సాయంత్రం మహబూబ్ అలీఖాన్ నవాబ్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి, వికారాబాద్ శాసనసభ్యుడు గడ్డం ప్రసాద్‌కుమార్ పాల్గొన్నారు. ముందుగా ప్రార్థనలు చేశారు. అనంతరం ఖర్జూర తినిపించి ఉపవాస దీక్షను విరమింపచేశారు.

అందరి సహకారంతో సంఘం అభివృద్ధి

మాట్లాడుతున్న నవంధ్రి సహకార సంఘం చైర్మన్ వెంకట్‌రాంరెడ్డి

బషీరాబాద్, మార్చి 28 : రైతులు, సభ్యుల సహకారంతో సంఘాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు నవంధ్రి సహకార సంఘం చైర్మన్ అల్లాపూర్ వెంకట్‌రాంరెడ్డి అన్నారు. శుక్రవారం సహకార సంఘం కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 95లక్షలు ఉన్న గోల్డ్ లోన్ రూ. ఐదున్నర కోట్లకు పెంచినట్లు తెలియజేశారు. ధాన్యం కొనుగోలు ద్వారా రూ. 5లక్షల 52వేలు ఆదాయం వచ్చిందన్నారు.2023-24 సంవత్సరానికి గాను ఎరువుల ద్వారా రూ. కోటి 20లక్షల లాభాలు వచ్చాయని వెల్లడించారు. సహకార సంఘం ఆధ్వర్యంలో నిర్మిస్తున్న రైస్ మిల్, గోదాంలను త్వరలోనే ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. కాశీంపూర్ గ్రామంలో కొత్తగా మరో సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వానికి ప్రతిపాదించినట్లు పాలక వర్గం తీర్మానం చేసి పంపినట్లు స్పష్టం చేశారు. సహకార కార్యాలయంపై రూ. 30లక్షల వ్యయంతో మీటింగ్ హాల్ గెస్ట్ రూమ్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. రూ. 2కోట్లు దీర్ఘకాలకరుణాలను ఇచ్చినట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ అజయ్‌ప్రసాద్, సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, గోపాల్‌రెడ్డి, ఆశోక్‌గౌతమ్, రంగారెడ్డి, హన్మంత్‌రెడ్డి, నవిన్‌రెడ్డి, గోపాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

సొసైటీకి రూ. 3 కోట్ల 77లక్షలు లాభం



సమావేశంలో మాట్లాడుతూతున్న సొసైటీ చైర్మన్ పి.సతీష్‌రెడ్డి

పూడూరు,మార్చి 28 : గత ఐదు సంవత్సరాల నుంచి మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి రూ.3 కోట్ల 77లక్షల లాభం వచ్చినట్లు పీఏసీఎస్ సొసైటీ చైర్మన్ పి.సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పూడూరు మండలం సొసైటీలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2001-22 సంవత్సరంలో సొసైటీ ద్వారా రైతుల పంటసాగు కోసం రూ.7 కోట్ల రుణాలు ఇవ్వగా, 2024-25 సంవత్సరంలో రూ.14కోట్ల 53 లక్షల రుణాలు అందజేసినట్లు తెలిపారు. ఎల్‌టీలోన్లు 2001-22 సంవత్సరంలో రూ.7కోట్ల 66లక్షలు ఇవ్వగా, 2025 సంత్సరంలోరూ.15కోట్ల 41లక్షలు అందజేసినట్లు వివరించారు. 2001-22లో బంగారంపై రుణాలు రూ.4కోట్ల 98లక్షలు ఇవ్వగా, 2025లో రూ.10కోట్ల 44లక్షలు ఇచ్చినట్లు తెలిపారు. మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లి గ్రామంలో 1500ల మెట్రిక్ టన్నుల, పెద్ద ఉమ్మెంతాల్ గ్రామంలో 1000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల గోదాములను నిర్మించినట్లు వివరించారు. ఈ గోదాములను వ్యాపారులకు లీజుకు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. అవసరం ఉన్న వారు పూర్తి వివరాల కోసం సొసైటీలోని అధికారులను సంప్రదించాలని వివరించారు. మండల ప్రజల అవసరాల మేరకు మన్నెగూడ చౌరస్తా వద్ద డీసీసీబీ బ్యాంక్ ఏర్పాటు చేస్తునట్లు తెలిపారు.

రికవరీ చేయడంలో గత పాలకమండలి విఫలం

సమావేశంలో మాట్లాడుతున్న పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి

బంట్వారం, మార్చి 28: గతంలో ఉన్న పాలకమండలి పీఏసీఎస్‌ను అదోగతి పాలు చేసిందని, పీఏసీఎస్ చైర్మన్ రాంచంద్రారెడ్డి మండి పడ్డారు. స్థానిక పీఏసీస్‌లో ఆయన అధ్యక్షతన శుక్రవారం సర్వసభ్య సమావేశం జరిగింది. గత పాలక మండలి రూ 25 లక్షల అక్రమాలు చేసిందని, ఈ విషయంలో డీసీసీబీ సైతం ధ్రువీకరించిందని, బాధితులకు నోటీసులు సైతం పంపడం జరిగిందన్నారు. దీంతో సంఘానికి తీవ్ర నష్టం జరిగిందని, వాటిని రికవరీ చేయడంలో గత పాలక మండల తీవ్రంగా విఫలమైందని చెప్పారు. పూర్తి స్థాయిలో రికవరీ చేసినట్లైతె సంఘం మరింత అభివృద్ధి సాధించేదన్నారు. ఇప్పటికైన వాటిని రికవరి చేయాలని చైర్మన్‌తో పాటు వైస్ చైర్మన్ సుధాకర్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఇదే సందర్భంగా గత ఆరు నెలలో సంఘం చేసిన పనుల నివేదికను సీఈవో వివరించారు. రూ 36.76 కోట్ల లావాదేవీలు జరిగినట్లు వివరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు సుదర్శన్‌రెడ్డి, మధుసూదన్ రెడ్డి, రాధాకృష్ణగౌడ్, సీఈవో బ్రహ్మం, మార్కెట్ కమిటి డైరెక్టర్ పోచారం యాదగిరి పాల్గొన్నారు.

ఒకటి నుంచి సన్న బియ్యం పంపిణీ

రేషన్ డీలర్ల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్

దొడ్డు బియ్యం ఇస్తే కఠిన చర్యలు

వికారాబాద్, మార్చి 28 : ఏప్రిల్ 1 నుంచి అన్ని రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం పంపిణీ చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్ తెలిపారు. శుక్రవారం వికారాబాద్ కలెక్టరేట్‌లోని అదనపు కలెక్టర్ చాంబర్‌లో జిల్లాలోని రేషన్ షాప్ డీలర్స్ అధ్యక్ష , కార్యదర్శులతో , జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం సన్న బియ్యం డిస్ట్రిబ్యూషన్ పై డీలర్స్ కి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉగాది పండుగ రోజు ఆదివారం సూర్యాపేట జిల్లాలో ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారని, తదుపరి జిల్లాల్లో ఏప్రిల్ ఒకటి నుంచి రేషన్ షాపుల ద్వారా కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం జరుగుతుందని డీలర్స్ కి తెలియజేశారు. ఒకవేళ సన్న బియ్యానికి బదులుగా దొడ్డు బియ్యం ఇచ్చినట్లయితే సంబంధిత డీలర్స్ పై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే జిల్లాలోని 588 రేషన్ షాపులకు సన్న బియ్యం పంపించినట్లు తెలియజేశారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రేషన్ డీలర్లు పాల్గొన్నారు.

యువతరాన్ని మోసం చేసేందుకే

రేషన్ కార్డు నిబంధన

యాలాల,మార్చి28: యువ వికాస పథకానికి దరఖాస్తు చేసుకునేందుకు ప్రభుత్వం పెట్టిన రేషన్ కార్డు నిబంధనను తక్షణమే తొలగించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉప్పలి మల్కయ్య మండల తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల ముందు ఆరు గ్యారెంటీల హామీలతో ప్రజలను నిలువునా ముంచి అధికారంలోకి వచ్చి , తీరా హామీలను నెరవేర్చాలని నిలదీసిన వారినంతా కేసుల పేరుతో భయభ్రాంతులకు గురిచేసి కాలయాపన కొనసాగిస్తుందన్నారు. ఇప్పు డు నిరుద్యోగ యువతకు చేయూతనిచ్చేందుకు అంటూ రాజీవ్ యువ వికాస పథకం పేరుతో వడ్డీ లేని ఋణాలను ఇస్తామంటూ అందుకు రేషన్ కార్డు నిబంధన పెట్టడం స్థానిక ఎన్నికల ముందు యువతరాన్ని మరోసారి మోసం చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల నర్సింహులు, మెట్టి కృష్ణ, కృష్ణయ్య గౌడ్, రామచందర్ తదితరులు పాల్గొన్నారు.

తైబజార్ వేలంపాట

దోమ,మార్చి 28: మండల పరిదిలోని దిర్సంపల్లి గ్రామంలో శుక్రవారం తైబజార్ వేలంపాటను స్పెషల్ ఆఫీసర్ నరేందర్ ఆధ్వర్యంలో నిర్వహించగా గ్రామానికి చెందిన తలారి వెంకట్‌రాములు తొంబైరెండు వేల రూపాయల అత్యధిక వేలంపాట పాడి తైబజార్‌ను దక్కించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనను సన్మానించారు. కార్యక్ర మంలో మాజీ ఎంపిటీసీ నవాజ్‌రెడ్డి, లక్ష్మి నారాయణ, ఈడిగి రాములు యువకులు, పెద్దలు పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి యువకుడు మృతి

పరిగి, మార్చి 28: ఈత కొట్టేందుకు లఖ్నాపూర్ ప్రాజెక్టులోకి దూకిన యువకుడికి గాయాలై చనిపోయాడు. పరిగి ఎస్ఐ సంతోష్‌కుమార్ అందించిన వివరాల ప్రకారం ధారూర్ మండలం మోమిన్‌కలాన్ గ్రామానికి చెందిన మహ్మద్ ఫయాజ్(24), అదే గ్రామానికి చెందిన అమ్మెనోళ్ల రాజేందర్ రెడ్డి ఇద్దరు కలిసి 27వ తేదీ గురువారం ఉదయం 10 గంటల ప్రాంతంలో మోటార్ సైకిల్‌పై పరిగికి వెళ్లారు. గురువారం సాయంత్రం తిరుగు ప్రయాణంలో లఖ్నాపూర్ ప్రాజెక్టులో స్నానం చేసేందుకు ఈత కొట్టడానికి ఫయాజ్ దూకగా సిమెంటు మెట్లు తాకడంతో తీవ్ర గాయాలపాలై తిరిగి రాలేదు. ఇదే విషయాన్ని రాజేందర్‌రెడ్డి తన అన్న రవీందర్‌రెడ్డికి ఫోన్ చేసి చెప్పాడు. లఖ్నాపూర్ ప్రాజెక్టులో ఈత కొట్టేందుకు ఫయాజ్ దూకగా మెట్లకు తగిలి గాయాలపాలై తిరిగి బయటకు రాని విషయం రవీందర్‌రెడ్డి వెంటనే ఫయాజ్ తండ్రికి ఫోన్ ద్వారా తెలియజేశాడు. శుక్రవారం ఉదయం వెతకగా ఫయాజ్ శవమై తేలాడు. తండ్రి గౌసోద్దీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సంతోష్‌కుమార్ తెలిపారు.

దళితులపై పెట్టిన కేసులను విరమించుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న దళిత ఫోరం రాష్ట్ర కార్యదర్శి రామన్న

కులకచర్ల, మార్చి 28 : దళితులపై అక్రమంగా పెట్టిన కేసులను విరమించుకోవాలని తెలంగాణ ఉద్యమకారుల దళిత ఫోరం రాష్ట్ర కార్యదర్శి పి రామన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములలో దళిత బహుజనులకే పౌరహక్కు ఉందని, ప్రభుత్వ అధికారులు దళితులపై అక్రమంగా కేసులు పెట్టడం వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. ప్రభుత్వ భూములు అక్రమార్కులైన భూకబ్జాదారుల చేతిలో ఉన్నాయని వాటిని కాపాడాని రెవెన్యూ అధికారులకు విజ్ఞప్తి చేశారు. జాతీయ ఎస్సీ కమీషన్‌ను ఈ విషయంపై ఆశ్రయించినట్లు తెలిపారు. పేదలకు న్యాయం జరగాలని, ప్రభుత్వ భూములను కాపాడే బాధ్యత రెవెన్యూ అధికారులపై ఉందని అన్నారు. ప్రభుత్వ భూముల్లో ఎప్పటి నుంచో పౌరహక్కులు కల్పించిన రైతులపైనే కేసులు పెట్టడం ఏమిటని ప్రశ్నించారు. దళితులపై పెట్టిన కేసులను వెంటనే విరమించుకోవాలని అన్నారు. కులకచర్లలో కొంతమందికి జరిగిన అన్యాయాన్ని దళిత సంఘాలు, బహుజనులు అన్ని పార్టీల నాయకులు ఖండించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, ప్రజాప్రభుత్వం అని చెబుతూ దళితులపై అక్రమంగా కేసులు పెట్టిస్తున్నారని ఆరోపించారు. దళితులపై పెట్టిన కేసులు ఉపసంహరించుకోవాలని అన్ని వర్గాల ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి న్యాయ పోరాటం చేస్తామన్నారు.

మాదకద్రవ్యాలతో పెడదారి పడుతున్న యువత

పోస్టర్లు విడుదల చేస్తున్న డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీతా పద్మావతి

పరిగి, మార్చి 28: మాదకద్రవ్యాలతో యువత పెడదారి పడుతుందని, డ్రగ్స్ వాడకంతో కలిగే దుష్పరిణామాలపై విస్తృతంగా అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని పరిగి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సునీతా పద్మావతి పేర్కొన్నారు. శుక్రవారం పరిగిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహనకు సంబంధించిన పోస్టర్లను ప్రిన్సిపాల్ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు బానిస కావడంతో మత్తులో అవాంఛనీయ సంఘటనలకు పాల్పడుతున్నారని అన్నారు. డ్రగ్స్ వాడటం వల్ల కలిగే పరిణామాలపై అవగాహన కల్పించడం ద్వారా వాటి బారిన పడకుండా చూడాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ డేవిడ్ విల్సన్, కళాశాల యాంటీ డ్రగ్స్ కమిటీ కన్వీనర్ గంగాధర్, అధ్యాపకులు డాక్టర్ సంపత్, జనార్దన్, సాయిలప్ప, ఆంజనేయులు, అంజమ్మ, వెంకటయ్య, మహేశ్, సత్యనారాయణ, విజయలక్ష్మి పాల్గొన్నారు.

మత సామరస్యానికి ప్రతీక ఇఫ్తార్‌విందు

మాజీ జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మీర్ మహమూద్‌అలీకి ఖర్జూరం తినిపిస్తున్న మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి, పక్కన అనిల్‌రెడ్డి

పరిగి, మార్చి 28: రంజాన్ మాసం పురస్కరించుకొని ఏర్పాటుచేసే ఇఫ్తార్‌విందులు మత సామరస్యానికి ప్రతీక అని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేశ్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం సాయంత్రం పరిగిలోని బృందావన్ గార్డెన్స్‌లో ఆయన ముస్లింలకు ఇఫ్తార్ విందు ఇచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణలో గంగా జమున తెహజీబ్‌లా అన్ని వర్గాల ప్రజలు కలిసి జీవనం సాగిస్తారని, రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ విందులతో మత సామరస్యం మరింత పరిఢవిల్లుతుందని చెప్పారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కొప్పుల అనిల్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు ఆర్.ఆంజనేయులు, బీఆర్ఎస్ నాయకులు కల్లు శ్రీనివాస్‌రెడ్డి, ఎ.సురేందర్‌కుమార్, మేడిద రాజేందర్, మీర్ మహమూద్‌అలీ, బి.ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, అజాహరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయంలోనే ముస్లింలకు ఆదరణ

బంట్వారం/కోట్‌పల్లి, మార్చి28: బీఆర్ ఎస్ ప్రభుత్వంలోనే ముస్లింలకు ప్రత్యేక ఆదరణ ఉండేదని కోట్‌పల్లి మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు సుందరి అనిల్ పేర్కొ న్నారు. రంజాన్ పండగను పురస్కరించుకుని శుక్రవారం మండల పరిధిలోని కరీంపూర్ గ్రామంలోని ముస్లింలకు వంట సామాగ్రి రంజాన్ కిట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, నేడు ప్రభుత్వం ముస్లింలకు ఎలాంటి ఆదరణ చూపడం లేదన్నారు. ప్రజలు మరో మారు కేసీఆర్ సీఎం కావాలని ఆకాంక్షిస్తు న్నారని చెప్పారు. ఏడాదిలోనే కాంగ్రెస్ అంటే ప్రజల్లో విరక్తి వచ్చిందని తెలియజేశారు.

కొడంగల్ ఆసుపత్రిలో కాయకల్ప పరిశీలన

కొడంగల్ ఆసుపత్రిని పరిశీలిస్తున్న వైద్య అధికారులు

కొడంగల్, మార్చి 28: పట్టణంలోని సీహెచ్‌సీ ఆసుపత్రిలో శుక్రవారం కాయకల్ప పరిశీలన జరిగింది. నారాయణపేట జిల్లా మద్దూర్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పావని ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి సౌకర్యాలను, చికిత్స విధానాన్ని పరిశీలించారు. ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ ప్రోగ్రాం ఆధ్వర్యంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ ఆసుపత్రుల్లో కాయకల్ప ప్రోగ్రాం నిర్వహించడం జతరుగుతుందని, కొడంగల్ ఆసుపత్రిలో నెలకొన్న సౌకర్యాలు, చికిత్స వంటి వాటికి సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిపారు గ్రేడింండ్‌ల వారిగా పరిశీలన కొనసాగుతుందని, కొడంగల్ ఆసుపత్రి తదుపరి లేవల్‌కు సెలెక్ట్ అవుతుందని ఆసుపత్రి సూపరిండెంట్ డా.చంద్రప్రియ తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ సాకేత్ పాల్గొన్నారు.

వక్ఫ్‌బోర్డు బిల్లును వ్యతిరేకిస్తూ నిరసన

పరిగి, మార్చి 28 : దేశంలో వక్ఫ్‌బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ బోర్డు పిలుపు మేరకు శుక్రవారం పరిగిలో మసీదుల వద్ద ముస్లింలు నిరసన తెలిపారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. వెంటనే బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

కొడంగల్: వక్ఫ్‌బోర్డు బిల్లు కొత్త చట్టం కాకుండా ప్రస్తుత విధానాన్ని కొనసాగించాల్సిన అవసరం ఉందని తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మహ్మద్ వసీం తెలిపారు. శుక్రవారం ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా బోర్డు పిలుపు మేరకు నమాజ్ అనంతరం ముస్లింలు శాంతియుత నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడతూపార్లమెంట్ సమావేశాల్లో వక్ఫ్ బోర్డు బిల్‌పై తీవ్రమైన చర్చలు జరగుతున్నట్లు పేర్కొన్నారు.

బొంరాస్‌పేట్: ఆల్ ఇండియా పర్సనల్ లా బోర్డు,తెలంగాణ స్టేట్ మైనారిటీ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు అబ్దుల్ వాహబ్ పిలుపు మేరకు మైనారిటీలు నల్ల బ్యాడ్జిలతో శాంతియుతంగా నిరసన తెలిపారు. కార్యక్రమంలో ఎఫ్ఏ సలాం, మొహమ్మద్ ముస్తాఫా, సాజిద్, టీఎస్ ఎంఎచ్‌పీఎస్ మొహమ్మద్ మసీం తదిదితరులు పాల్గొన్నారు

పరిగి: నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలుపుతున్న ముస్లింలు

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, శ్రీమతి జె. దేవి భర్త ముని, గ్రా॥ మైసిగండి, మండలము కడ్తాల్, జిల్లా రంగారెడ్డి, తెలంగాణ వాస్తవ్యులు స్వార్జితం క్రింద సంపాధించిన ఆస్థిని తనఖా పెట్టుకొని శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ షాద్‌నగర్ బ్రాంచి వారు లోన్ ఇవ్వడానికి నిశ్చయించినారు, కావున ఇట్టి యొక్క ఆస్థిపై ఎవరికైనా ఆరోపణలు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల 3 రోజులలోగా మా బ్రాంచి నందు సంప్రదించగలరు. లేనిచో ఈ యొక్క ఆస్థిపై ఎటువంటి వివాదాలు లేనివిగా పరిగణించి మా క్లయింటు ముందుకు కొనసాగుతారు.

ఆస్థి షెడ్యూల్ : - గ్రామం మైసిగండి, మండలము కడ్తాల్, జిల్లా రంగారెడ్డిలో సర్వే నెం.401/రూ/1/2 లో 110 చదరపు గజముల ప్లాటు కలదు.

హద్దులు : - తూర్పు: రోడ్డు, **పడమర:** ఇతరుల స్థలము, **ఉత్తరము:** పి. పర్షు గృహము, **దక్షిణము:** రోడ్డు.

బి.రాజశేఖర్ రాజు, అడ్వకేట్
ఇం.నెం. 12-24, నెహ్రూ కాలనీ, షాద్‌నగర్, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.
సెల్: 9849415189

ప్రజల మన్ననలు పొందాలి..

చెన్నారెడ్డిని సన్మానిస్తున్న ఉద్యోగులు, సిబ్బంది

బాలకృష్ణను సన్మానిస్తున్న దృశ్యం

వికారాబాద్, మార్చి 28 : ఉద్యోగ కాలంలో మంచి సేవలు చేసి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా అదనపు కలెక్టర్ సుధీర్ తెలిపారు. శుక్రవారం వికారాబాద్ మండల పరిషత్ కార్యాలయ రవీంద్ర మండపంలో ఎంపీడీవో కార్యాలయ పర్యవేక్షకుడు గుచ్చమల్ల చెన్నారెడ్డి ఉద్యోగ విరమణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 38 సంవత్సరాలుగా ప్రభుత్వ ఉద్యోగంలో విజయవంతంగా పని చేసిన చెన్నారెడ్డికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనులను శ్రద్ధతో నిర్వహించారని గుర్తు చేశారు. ఉద్యోగ విరమణ పొందిన చెన్నారెడ్డి మాట్లాడుతూ...తన ఉద్యోగ సమయంలో తనకు సహకరించిన ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. ప్రభుత్వం ఏ పని అప్పగించినా దానిని తప్పక పూర్తి చేశానని అన్నారు. ప్రత్యేకంగా వికారాబాద్ మండల సిబ్బంది, ఉద్యోగులకు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం చెన్నారెడ్డిని ఘనంగా ఆయా ఉద్యోగులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ ఎంపీడీవో వినయ్ కుమార్,ఎంపీవో దయానంద, మాజీ ఎంపీపీ చంద్రకళ కమల్ రెడ్డి,ఆయా శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

మోమిన్‌పేట: ప్రతి ప్రభుత్వ ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని డీసీసీబీ ఉపాధ్యక్షుడు రవీందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మేకనంపల్లి సొసైటీ సీఈవోగా పనిచేసిన బాలకృష్ణ ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని మేకనంపల్లి జేకేఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. ఉద్యోగ విరమణ పొందుతున్న బాలకృష్ణ మల్లమ్మ దంపతులను సన్మానించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేక వనంపల్లి సీఈవోగా బాలకృష్ణ అంకితభావంతో పనిచేస్తూ అందరి మన్ననలు పొందడం విశేషం అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్ డిసిసిబి డైరెక్టర్ లు రామ్ రెడ్డి, మేక వనంపల్లి సొసైటీ చైర్మన్ పట్లోళ్ల అంజిరెడ్డి , మోమిన్ పేట సొసైటీ చైర్మన్ బండ విష్ణువర్ధన్ రెడ్డి , వైస్ చైర్మన్ వినయ్ కుమార్, డీసీవో నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

Andhra Pradesh State Financial Corporation
(Incorporated under the State Financial Corporation Act. LXIII of 1951)
RANGAREDDY (WEST) BRANCH

PUBLIC NOTICE

This is to inform to the public at large that A.P. State Financial Corporation is proposing to sanction a medium term loan of Rs. 12.00 lakhs to **M/s. TECHNO SYSTEMS,** a sole proprietary concern of **Sri Chaganti Suresh Kumar,** situated at Plot No. 713, 714, 715, Opp: Nagarjuna RMC, Srinagar Colony, Rampally Road, Near Cherlapally Bus Stop, Medchal-Malkajgiri District-500 051 for meeting its working capital requirements under MSME-MTL Scheme. The promoter is proposing to offer the following properties towards Collateral Security for the above medium term loan and submitted relevant documents/title deeds with an intention to create equitable mortgage in favour of our Corporation.

SCHEDULE OF PROPERTIES

Item No. I:
Sri Chaganti Suresh Kumar is proposing to offer All that piece and parcel of Open Plot No. 56, admeasuring 147.00 Sq.yds. in 'LIKHITHA MEADOWS-PHASE-II', covered by Sy.No. 200/P, situated at Thuprakhurdu Village and GP, Maheshwaram Mandal, Rangareddy District, together with buildings constructed / to be constructed thereon. The property is bounded by **North:** Plot No. 55, **South:** Plot No. 57, **East:** Plot No. 53 and **West:** 30' wide Road.

Item No. II:
Sri Chaganti Suresh Kumar is proposing to offer All that piece and parcel of Open Plot No. 57, admeasuring 147.00 Sq.yds. in 'LIKHITHA MEADOWS-PHASE-II', covered by Sy.No. 200/P, situated at Thuprakhurdu Village and GP, Maheshwaram Mandal, Rangareddy District, together with buildings constructed / to be constructed thereon. The property is bounded by **North:** Plot No. 56, **South:** Plot No. 58, **East:** Plot No. 52 and **West:** 30' wide Road.

The surety is claiming title to the above properties by virtue of Regd. Sale Deed Doc.No. **12078/2022, Dated 10-06-2022.**

Therefore, public are hereby cautioned not to enter into any contracts / agreement with the above borrower / surety in respect of above property. If any person / Financial Institution / Bank have any objections, with regard to the said property, please inform the undersigned in writing with documentary proof within 7 days from the date of this notice, otherwise the Corporation will proceed with equitable mortgage by way of Deposit of title deeds. Thereafter, no complaints shall be entertained and the mortgage created in favour of corporation is valid and binding on all the concerned.

Place: Hyderabad
Date: 29-03-2025

Sd/- SENIOR BRANCH MANAGER
Rangareddy (West) Branch, A.P. State Financial Corporation,
5-9-194, Chirag Ali Lane, Hyd-500 001.
Chirag Chira All Lane, P.B.No: 165, Hyderabad-500 001,
9866512501, 040-23201646, 23202550, 23202551.
e-mail: rrw-general@tgsfc.in